వృద్ధుడి అదృశ్యం

లింగరాజు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 12: మతిస్థిమితం లేని ఒక వృద్ధుడు అదృశ్యమైన ఘటన ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి చంద్రగిరికాలనీలో నివాసముండే నాగమణి (67) తన భర్త చనిపోవడంతో తమ్ముడైన లింగరాజు (58)తో కలిసి ఉంటోంది. లింగరాజుకు జ్ఞాపకశక్తి ఉండకపోవడంతో పాటు మతిస్థిమితం లేదు. అతడు తరుచూ హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లోని గాయత్రి సేవా సంస్థను సందర్శించేవాడు. ఈనెల 3న ఉదయం టిఫిన్ తీసుకువచ్చేందుకు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆ సంస్థలో పనిచేసే శైలజ ఫోన్ చేసి, లింగరాజు ఇక్కడికి వచ్చాడని తెలిపింది. నాగమణి ఫోన్‌లోనే లింగరాజుతో సంభాషించి, ఇంటికి రావాలని సూచించింది. కాగా ఎంతకూ ఇంటికి తిరిగి రాకపోవడంతో శనివారం సాయంత్రం ఆమె ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పీఆర్‌జీటీఏ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

మన్సూరాబాద్: ప్రొగెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (పీఆర్‌జీటీఏ) మొదటి సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం మల్లికార్జుననగర్ నార్త్‌కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం, ఇతర విభాగాల చెందిన నూతన కమిటీలను ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేశారు. పీఆర్‌జీటీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా వేమిరెడ్డి దిలీప్‌కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారిగా డా.ఇడికోజు నిర్మలానందం, సంయుక్త కార్యదర్శి, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా డా.ఇడికోజు శ్రీనివాసచారి, కార్యదర్శిగా నరహరిప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి, ఆఫీస్ బేరర్లుగా కొత్తూరు రామకృష్ణారెడ్డి, పస్ల విద్యాసాగర్ నియమితులయ్యారు.

వివేకానంద యువతకు స్ఫూర్తి

- పలు ప్రాంతాల్లో నివాళులర్పించిన నాయకులు, యూత్ అసోసియేషన్లు

గాంధీ దవాఖానలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైద్యులు

స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు

చిక్కడపల్లి, జనవరి 12: స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. వివేకా జ్యోతి సేవా సమితి అధ్యక్షుడు ఎ.దశరథ్ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్‌లో వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శం అన్నారు. వివేకానందుడి బోధనలు యువతకు స్ఫూర్తిమంత్రాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, నాయకులు రాకేశ్‌కుమార్, పున్న సత్యనారాయణ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, వంశీ, నవీన్, వల్లాల శ్యామ్‌యాదవ్, దీన్‌దయాల్‌రెడ్డి, చాణిక్యరెడ్డి పాల్గొన్నారు. చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రాంథాలయంలో స్వామి వేకానంద జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి హాజరై వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్-1 గ్రంథపాలకురాలు చంద్రకళ, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీ దవాఖానలో..

బన్సీలాల్‌పేట్: గాంధీ దవాఖానలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఆర్ఎంఓ డాక్టర్ శాంతారాణి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామిజీ బోధనలు అందరికి ఆదర్శనీయమని ఆమె అన్నారు. జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నర్సింహ మూర్తి, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో..

బొల్లారం: న్యూబోయిన్‌పల్లిలో స్వామి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి లక్ష్మణ్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం హ్యూమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్లాంకేట్లు అందజేశారు.

జేబీఎస్ చౌరస్తాలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, తదితరులు

వివేకానందుడి బోధనలు దేశానికి ఆదర్శం

మారేడ్‌పల్లి, జనవరి 12: స్వామి వివేకానందుడి బోధనలు యావత్ దేశానికి ఆదర్శమని బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని జేబీఎస్ చౌరస్తాలోని వివేకానంద విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ ఆ మహనీయుడి బోధనలు దేశానికి ఆదర్శమని, యువత ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుగోవింద్ సింగ్ ప్రకాశ్ పురబ్ 358వ జయంతిని ఆదివారం కంటోన్మెంట్‌లో ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిక్కులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గురుగోవింద్ సింగ్ యొక్క బోధనలు శాంతితో పాటు మత సామరస్యతను పెంపొందించి ఆయన బోధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బల్‌దేవ్ సింగ్, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ హర్‌ప్రీత్ సింగ్, రాగి జాతాస్, సరబ్‌జీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. **– బొల్లారం, జనవరి 12**

గ్యార్వీ ఉత్సవాలకు హాజరైన తలసాని


బోయిగూడలో జరిగిన గ్యార్వీ ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, జనవరి 12: బోయిగూడలోని కళారంగ్‌కాలనీ సమీపంలోని గౌస్-ఎ-పాక్ చిల్లా వద్ద ఆదివారం జరిగిన గ్యార్వీ ఉత్సవాలకు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు మహ్మద్ అస్లం ఆయనను సన్మానించిన అనంతరం పేదలకు అన్నదానం చేశారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు జి.పవన్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మిపతి, వెంకటేశన్ రాజు, ఏసూరి మహేశ్, జావెద్, అయూబ్, ఫహీమ్, అబ్బాస్, కళారంగ్‌కాలనీ అధ్యక్షుడు మహ్మద్ గౌస్, అస్లమ్, ఉమరుద్దీన్, విజయ్, ముర్తుజా, అక్బర్, బాలకృష్ణ, గౌసియా బేగం, కళావతి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

దర్గా వద్ద ప్రార్థనలు

బొల్లారం: ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని కంటోన్మెంట్ బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసిన్ హజరత్ సయ్యద్ మహబత్ ఆలీ షా ఖ్వాదరీ చిస్తీ రహముతుల్లా ఆలై దర్గాను దర్శించుకొని ప్రార్థనలు చేశారు.

కులవృత్తులకు ప్రోత్సాహం అందించాం

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జనవరి 12: గత బీఆర్ఎస్ ప్రభుత్వం గంగపుత్రులతో పాటు కుల వృత్తులకు ఎంతో ప్రోత్సాహం అందించిందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గాంధీనగర్ డివిజన్ అరుంధతినగర్ గంగపు సంఘం 14 వార్షికోత్సవం సందర్భంగా సంఘం అధ్యక్షుడు కైరంకొండ నర్సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గంగపుత్రులు అన్ని రంగాల్లో రాణిచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, గౌరవ అధ్యక్షుడు నాగుల ప్రకాశ్ బెస్త, కార్యనిర్వాహణ అధ్యక్షుడు పూసరాజు బెస్త, ప్రధాన కార్యదర్శి దేవయ్య, వంశీకృష్ణ, కాశమేనిన నవీన్, సలహాదారులు కొమ్ము సంగయ్య, సురేశ్, నవీన్, పెంటం చందు, కొమ్ము నవీన్, కొమ్ము ప్రవీణ్, బిజ్జి ధనుంజయ్ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి: చిక్కడపల్లి గంగపుత్ర (బెస్త) సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం గాంధీనగర్‌లో సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు గుండు జగదీశ్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం మరింత అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నరల వెంకటేశ్, ఎం.వినోద్, సురేందర్, నరసింహ, స్వామి, పారుపల్లి యాదగిరి, రాజ్‌కుమార్, పెద్దపల్లి సుజాత, ధనలక్ష్మి, సుమలత సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు

పెయింటింగ్ పోటీల్లో పాల్గొని సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

బేగంపేట్, జనవరి 12: చిత్రలేఖనం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తుందని వాల్ హార్ట్ పెయింటింగ్స్ డ్రాయింగ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బేగంపేట్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ఆ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన వివిధ రకాల పెయింటింగ్ చిత్రాలు అమితంగా ఆకట్టుకున్నాయి. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సరికొత్త ఆలోచనలు, ప్రయోగాలు చేయడానికి, వారిలో ఆత్మ విశ్వాసం పరిశీలన నైపుణ్యాలు పెంచుతాయని నిర్వాహకులు శశిధర్‌రెడ్డి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు వివిధ విభాగాల్లో బహుమతులు అందజేశారు.

పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని నిరాశ్రయుల కోసం ఆదివారం 268వ అన్నదానం నిర్వహించారు. సభ్యులు అఖిల్, ఇర్ఫాన్, హరీశ్, నేహా అన్సారి పాల్గొన్నారు. **– బన్సీలాల్‌పేట్**

ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు

సైదాబాద్, జనవరి 12 : సంక్రాంతిని పురస్కరించుకొని కరణ్‌బాగ్ కాలనీ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీలోని పార్క్-2 వద్ద నిర్వహించిన పోటీల్లో 32 మంది మహిళలు, బాలికలు పాల్గొన్నారు. ముగ్గురు న్యాయనిర్ణేతలు ఉత్తమ ప్రతిభను కనబర్చిన మోనిక (రూ.2,000, మొదటి బహుమతి), నాగలక్ష్మి (రూ.1,500, ద్వితీయ), రాజేశ్వరి (రూ.1,000 తృతీయ)లకు ఎంపిక చేశారు. వారికి కరణ్‌బాగ్ కాలనీ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు బహుమతులను అందజేశారు. అభినందించారు.

సంక్రాంతికి ఊర్లకు మళ్లిన ప్రజలు..

ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్న మహాత్మా గాంధీ బస్‌స్టేషన్

- ప్రయాణికుల రదీతో ఎంజీబీఎస్ కిటకిట
- ఏర్పాట్లను పరిశీలించిన ఆర్ఎం శ్రీలత

సుల్తాన్‌బజార్, జనవరి 12: సంక్రాంతి నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీతో కిట కిటలాడుతోంది. ఈ యేడాది సంక్రాంతికి 6,432 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చి నట్లు టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీలత పేర్కొన్నారు. రద్దీ కారణంగా ఈ నెల 11 నుంచి 14వ తేది వరకు జేబీఎస్, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కేపీహెచ్‌బీ, సీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఆరాంఘర్ పాయింట్ల నుంచి బస్సులను నడుపుతున్నట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె ఎంజీబీఎస్‌లో పర్యటించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుం డా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఈస్ట్‌జో న్ డీసీపీ డాక్టర్ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్యలు ఎంజీబీఎస్‌లో రంగారెడ్డి రీజినల్ ఆర్ఎం శ్రీలతతో కలిసి పర్యవేక్షించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం ఒక్కరోజే 500కు పైగా సర్వీసులను నడిపినట్లు శ్రీలత తెలిపారు.

ఆకట్టుకున్న శుభాకాంక్షలు..

సంక్రాంతికి తమ తమ ఊర్లకు వెళ్లేందుకు ఎంజీబీఎస్‌కు చేరుకున్న ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్ రీజనల్ ఆధ్వర్యంలో ఎంజీబీఎస్ ఆవరణలోని రంగు రంగుల పూలతో రాసిన సంక్రాం తి శుభాకాంక్షలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి.

సంక్రాంతిని ప్రశాంతంగా జరుపుకోవాలి..

సంక్రాంతి సందర్భంగా నగరంలో నివసించే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీ పీ డాక్టర్ బాలస్వామి సూచించారు. ఈ మేరకు ఆయన ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ నర్సయ్య, ఆర్‌టీసీ రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలతతో కలిసి ఎంజీబీఎస్‌లోని అన్ని ఫ్లాట్ ఫాంలను సందర్శించి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా తీసుకున్న చర్యలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పతం గులు ఎగుర వేసే క్రమంలో చైనా మాంజాను ఉపయోగించరాదని స్పష్టం చేశారు.

ఎంజీబీఎస్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్ఎం శ్రీలత, ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య

అనారోగ్యంతో వ్యక్తి మృతి..

కాచిగూడ, జనవరి 12: రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)శంషాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం-2 చివర్లో అనారోగ్యంగా ఉంటూ శనివారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై ఆకుపచ్చ రంగు చొక్క, కాకి రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌పాత్‌పై వృద్ధుడు..

అనారోగ్యంతో ఫుట్‌పాత్‌పై వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (60) కాచిగూడ ఆర్టీసీ బస్ టర్మినల్ ఫుట్‌పాత్‌పై ఆదివారం అనారోగ్యంతో మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై బూడిద రంగు చొక్క, నషంరంగు ప్యాంట్ ధరించి ఎత్తు 5.3 ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

పారిశుధ్యంపై అవగాహన ఉండాలి

మలక్‌పేట: ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని మలక్‌పేట ఎమ్మెల్యే బలాల అన్నారు. అసెజ్ వా (వరల్డ్ మిషన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ యంగ్ అడల్ట్ వర్కర్ వలంటీర్ గ్రూప్ ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం వాహెద్‌నగర్‌కాలనీ గోల్నాక బ్రిడ్జి వద్ద 'షీ క్లీన్' పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. 250 మంది యువత చెత్తాచెదారాన్ని పోగుచేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణపై చైతన్యాన్ని పెంపొందించటం అభినందనీయమన్నారు. ఇంటిని, పరిసరాలను ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అలాగే కాలనీలు, బస్తీలను ఉంచుకోవాలన్న సందేశాన్నిస్తూ నిర్వహించిన కార్యక్రమం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆరోగ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

సంక్రాంతి పండుగ కోసం తమ సొంతూర్లకు వెళ్లేందుకు ప్రజలు బారులుతీరారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్ స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ భారీ పెరిగిపోయింది. దీనికి తగ్గట్టుగా ఆర్టీసీ అధికారులు, పోలీసులు ప్రయాణికుల రక్షణ కోసం తగిన ఏర్పాట్లు చేపట్టారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రత కోసం తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు